విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 07, ఫిబ్రవరి 2024 4 పేజీలు

ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ధాన్యం సేకరణపై జాయింట్ కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయ డానికి తగినన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ చేపట్టే క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ఏ ఒక్క రైతు కూడా తాను పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర రాలేదని బాధపడకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వీలున్నంతవరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ గోడౌన్లలో నిల్వ చేయాలని అవసరమైతే ప్రైవేట్ గోదాములు వినియోగించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు

2

టెన్త్,ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటిలోటుపాట్లులేకుండాపకడ్బందీగానిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టర్ వారి క్యాంపుకార్యాలయంలో 10వ తరగతి,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై వివిధశాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. 81 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలకు 52076 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. వీరిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 25202 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 24243, ఒకేషనల్ విద్యార్థులు 2631 మంది ఉన్నారు. 4 ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే మార్చి 18వ తేదీ నుంచి 30 తేదీ వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల మధ్య 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 176 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు మొత్తం 32834 మంది విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా10ఫ్లయింగ్ స్క్వాడ్,బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ

2

15లోపు ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దండి

కలెక్టర్, కమిషనర్‌కు డెడ్ లైన్ ఇచ్చిన టీడీపీ నేత నారాయణ

అధికారుల్ని కూడా కోర్ట్ మెట్లు ఎక్కిస్తా

ఇంకా 2263 డబులింగ్ ఉన్నాయ్ ఇది కరెక్ట్ కాదు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఓటరు వెరిఫికేషన్ లిస్ట్‌లో... 2263 డబులింగ్ ఉన్న నేపథ్యంలో... మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ.. టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి... నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ ను తన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు డబులింగ్ ను సరి చేయాలని కమిషనర్‌ను కోరారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఓటర్ వెరిఫికేషన్ విషయమై...ఈ రోజు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్‌ను కలవడం జరిగిందన్నారు. ఆ లిస్ట్‌లో ఒకటి రెండు కాదని...2263 డబులింగ్ ఉన్నాయన్నారు. ఇది కరెక్ట్ కాదన్నారు. అదే విధంగా మూడు వారాల క్రితం కూడా 16 డివిజన్‌లో 14 పేర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ 14 మంది ఇప్పుడు ఆ ఇంట్లో లేరని...అయినా వాటిని డిలీట్ చేయలేదన్నారు. నెక్స్ వీక్ వస్తే...దాంట్లో నాలుగు పేర్లు మాత్రమే డిలీట్ చేసి...మిగతావి అలానే వదిలేశారన్నారు. ఆ రోజే చెప్పానని డిలీట్ చేయకపోతే నేను కోర్టు కైనా వెళతానని...వెంటనే ఆ పక్క రోజే మిగతా వాటిని డిలీట్ చేశారని తెలిపారు. దాదాపు ఏడు నెలల నుంచి ఓటర్ వెరిఫికేషన్ పై నేను ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. ఓటర్ వెరిఫికేషన్ విషయంలో... ప్రతీ రోజు మా నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలతో టెలీ కాన్ఫరెన్స్ తీసుకొని మాట్లాడడం జరుగుతుందన్నారు. అందరూ నిస్పక్షపాతం చేయండని...ఒక్క దొంగ ఓటు కూడా మనకు వద్దని...వేరే వాళ్లకి కూడా దొంగ ఓట్లు ఉండేందుకు వీలు లేదని చెప్పడం జరిగిందన్నారు. ఇంత చేస్తున్నా...ఇంకా డబులింగ్ రావడం సరికాదన్నారు. నేను గతంలో మున్సిపల్ శాఖామంత్రిగా పని చేశానని...ఇలా ఊరికిమంటే నేను రావడం బాగుండదని...ఇప్పటికే కలెక్టర్, కమిషనర్‌కి చెప్పడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీ వరకు కలెక్టర్, కమిషనర్‌లకు డెడ్ లైన్ ఇస్తున్నానని...ఇంతలోపలే ఓటర్ వెరిఫికేషన్‌లో చేర్పులు, మార్పులు, డెత్‌లు అన్నీ సరి చేసి నిస్పక్షపాతమైన లిస్ట్ ను విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో... ఆ జాబితాను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకి పంపిస్తానన్నారు. అప్పుడు కూడా అధికారులు స్పందించకపోతే...ఒక వారం చూస్తానని... ఆ తరువాత నేరుగా కోర్టుకి వెళుతానని నారాయణ హెచ్చరించారు. ఎందుకంటే...ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన తరువాత...ఆ లిస్ట్ మీద అధికారులు యాక్షన్ తీసుకోరన్నారు. అబ్దుల్ అజీజ్ మాటాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలోనే 30వేల దొంగ ఓట్లను గుర్తించడం జరిగిందని కమిషనరే చెప్పారన్నారు. నిజంగానే ఆయన ఓటరు వెరిఫికేషన్ మీద ప్రత్యేక దృష్టి సారిం చారన్నారు. ప్రభు

2

డాక్టర్-జనాభా నిష్పత్తిపై రాజ్యసభలో బీదమస్తాన్ రావు ప్రశ్న

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: డాక్టర్ - జనాభా నిష్పత్తిపై రాజ్యసభలో బీద మస్తాన్‌రావు ప్రశ్నించారు. గతమూడు సంవత్సరాలలో దేశంలో డాక్టర్-జనాభా నిష్పత్తి ఈ నిష్పత్తి అంతర్జాతీయ ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణంగా ఉందా అలా అయితే, దాని వివరాలు వైద్యుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా అని నిలదీశారు. డాక్టర్లు ఇతర దేశాలకు వెళ్లకుండా చేపట్టిన చర్యలు దాని వివరాలు కాకపోతే, దానికి కారణాలు ఏమిటి? అని ప్రశ్నించగా దానికి ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్ సమా ధాన మిస్తూనేషనల్ మెడికల్ కమిషన్ అందించిన సమాచారం ప్రకారం 13,08,009 మంది అల్లోపతి వైద్యులు రాష్ట్ర వైద్య మండలి నేషనల్ మెడికల్ కమిషన్‌లో జూన్, 2022 నాటికి నమోదు చేసుకున్నారన్నారు. నమోదిత 80% లభ్యత అల్లోపతి వైద్యులు 5.65 లక్షల ఆయుష్ వైద్యులు కలిపి దేశంలో డాక్టర్-జనాభా నిష్పత్తి1:834 ఉందన్నారు. అది డబ్ల్యూహెచ్ఓ ప్రమాణం 1:1000 కంటే మెరుగైందని తెలిపారు. ప్రభు త్వం వైద్య కళాశాలల సంఖ్యను పెంచి ఎంబిబిఎస్ సీట్లను పెంచిందనీ, 2014కి ముందు 387 ఉన్న మెడికల్ కాలేజీలు ఇప్పుడు 706కి పెరిగి 82% పెరిగాయి అని చెప్పారుఇంకా,ఎంబిబిఎస్సీట్లు 2014కి ముందు 51,348 నుండి 1,08, 940కి ఇప్పటివరకు పెరిగి 112% వృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. ఇప్పుడు 2014కి ముందు 31,185 పీజీ సీట్లు ఉండగా ఇప్పుడు 70,645కి పెరిగి 127% వృద్ధి సాధించామని మంత్రి తెలిపారు.

డాక్టర్, మెడికల్ ప్రొఫెషనల్‌ని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు: అప్‌గ్రేడ్ చేయడం ద్వారా కొత్త వైద్య కళాశాల స్థాపన కోసం కేంద్ర ప్రాయోజిత పథకం జిల్లా/రిఫరల్ ఆసుపత్రి కింద 157లో108 కొత్త వైద్య కళాశాలలు ఇప్పటికే పనిచేస్తున్నాయిమంత్రితెలిపారు. ఇప్పటికే ఉన్న ఎంబిబిఎస్,పీజీ సీట్లను పెంచడానికి కేంద్ర ప్రాయోజిత పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ/కేంద్ర ప్రభుత్వ వైద్య

2

రామాయపట్నం పోర్టు పనులను అడ్డుకున్న కర్లపాలెం గ్రామస్తులు



విశాలాంధ్ర- గుడ్లూరు : కర్లపాలెం గ్రామాన్ని వెంటనే ఖాళీ చేయాలని లేని పక్షంలో వెంటనే ప్యాకేజ్ ఇవ్వాలని కోరుతూ కర్లపాలెం గ్రామస్తులు సోమవారం నుండి పోర్టు పనులను ఆపివేశారు. మంగళవారం వారి ఆందోళన రెండో రోజు చేరుకుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు పోర్టులోకి ఎలాంటి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. ట్యాంకర్లు మాత్రమే పంపించారు. రెండు రోజుల నుంచి ఆందోళన జరుగుతున్నప్పటికీ అధికారులు ఎవరూ కూడా రాకపోవటం సరైనది కాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి సిఐటియు, పోర్టు నిర్వాసితుల సంక్షేమ సంఘం శిబిరం దగ్గరకు వెళ్లి మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోర్టు నిర్మాణం కోసం ఆవుల వారి పాలెం మొండి వారి పాలెం కర్లపాలెం గ్రామాల వారు ఎంతో త్యాగం చేశారని కానీ వారికి నష్టపరిహారం ఇవ్వడంలో అధికారులు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కర్లపాలెం గ్రామాన్ని ఖాళీ చేయించాలని అప్పటివరకు ప్యాకేజీని వారి అకౌంట్లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశాడు. రేపు కోర్టులో వాయిదా ఉందని వాయిదా అనుకూలంగా వస్తే మంచిదని లేకుంటే కలెక్టర్ కూడా ప్యాకేజీ ఇస్తామని చెప్పాడని దానిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. చివరికి చేసేది లేక అధికారులు వెను తిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చాపల రమణయ్య, బాలాజీ, వెంకట్, మీరయ్య, శ్రీను, సుబ్బరాయుడు సుబ్బారావు, మహిళలు సుశీల సుజాత మస్తానమ్మ శ్యామల దుర్గవెంకటేశ్వరమ్మ పోర్టు నిర్వాసిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు, నూతల పా టి వెంకటేశ్వర్లు, ఉపేంద్ర ఆవులు వారి పాలెం కాపు శ్రీను పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పరిశీలించిన కొలంబియా యూనివర్సిటీ స్కాలర్

25

విశాలాంధ్ర - ఉలవపాడు : కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అమరావతి ఉత్తర్వులు ప్రకారం, ప్రొఫెసర్ అలెక్స్ ఎబుల్ కొలంబియా యూనివర్సిటీ స్కాలర్, అసోసియేటివ్ ప్రొఫెసర్స్ ,మండల పరిధిలోని కరేడు ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ బాలికలు పాఠశాలను సందర్శించారు. విద్యా ర్థులకు ఏ విధమైన మెరుగైన విద్యా సౌకర్యాలు ఉన్నాయి సాంకేతిక పరం గా ప్రభుత్వం ఎలాంటి మెరుగైన అవకాశాలు విద్యార్థులకు ఇస్తున్నది విద్యార్థులను వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నారు అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా విద్యార్థులకు ఎలాంటి సాంకేతికపరమైన విద్య అవసరమో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎంవివి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులను అందిస్తున్నదని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు అదేవిధంగా పాఠశాలల్లో ఐ ఎఫ్ పి ప్యానల్స్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ప్రతి రూములో ఏర్పాటు చేసిందని వాటి ద్వారా విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 17న నెల్లూరులో జరిగిన విద్యా సదస్సులో, అన్ని రాష్ట్రాలలో కల్ల ఆంధ్రప్రదేశ్ మెరుగైన సాంకేతికపరమైన విద్యను అందిస్తున్నదని వక్తలు తెలియజేశారని అలెక్స్‌కి తెలిపారు. మండల విద్యాశాఖ తరఫున వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

డాక్టర్-జనాభా నిష్పత్తిపై రాజ్యసభలో బీదమస్తాన్ రావు ప్రశ్న

(మొదటి పేజీ తరువాయి)

కళాశాలలు బలోపేతం చేయడానికి/ అప్‌గ్రేడేషన్ చేయడానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన పథకం ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ చేయుట కొరకు సూపర్ స్పెషాలిటీ బ్లాకుల నిర్మాణం చేపట్టుట. అందులో భాగంగా మొత్తం 75 ఆమోదించబడిన ప్రాజెక్టులకు గాను 64 ప్రాజెక్టులు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కింద కొత్త ఏఐఐఎంఎస్ ఏర్పాటుకోసం ఇప్పటికే ఆమోదించబడిన 22 ఏఐఐఎంఎస్‌లో 19లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అధ్యాపకుల అవసరాలు, సిబ్బంది, ఇతర మౌలిక సదుపాయాలు మొదలగు నిబంధనలను కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటులో సడలింపు చేశామని తెలిపారు. అధ్యాపకుల కొరతను తీర్చడానికి డిఎన్‌బి అర్హతను నియామకాలలో గుర్తించారు. వైద్య కళాశాలలో ఉపాధ్యాయులు,డీన్, ప్రిన్సిపాల్, డైరెక్టర్ పోస్టుల నియామకం పొడిగింపుతిరిగి ఉపాధి కోసం వయోపరిమితిపెంపు70 సంవత్సరాల వరకు పొడిగింపబడిందని కేంద్రఆరోగ్య కుటుంబమంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు.

టెన్త్,ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతం చేయాలన్నారు.పరీక్ష సమయానికి నిర్ణీత సమయాన్ని కంటే ముందుగానే పరీక్షాకేంద్రాలకువిద్యార్థులుచేరుకునేలాఅవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులందరూ ఎలాంటి టెన్షన్ లేకుండాప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగాఅవగాహనకల్పించాలన్నారు. ఈరెండు పబ్లిక్ పరీక్షలకుసంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటుచేసి అన్ని పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులను తనిఖీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎటువంటి మొబైల్ ఫోన్లు,స్మార్ట్ వాచీలుఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండాగట్టి చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షాకేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ఇతర వ్యక్తులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలసమయంలో అంతరాయం లేనినిరంతర విద్యుత్ సరఫరాచేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం లో త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ పనులను చేయించాలని అన్నారు. ఆర్‌టిసి వారు విద్యార్థులకు సౌకర్యవంతంగా పరీక్షలకు ఒక గంట ముందుగానే వెళ్ళే విధంగా వివిధ గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. రవాణా శాఖ ద్వారా పరీక్షల ప్రశ్న పేపర్ల పంపిణీకి వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లను చేసి పరీక్షలను విజయ వంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.తొలుత జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకుచేపట్టాల్సిన కార్యాచరణ ప్రైవేట్‌ఐ(శ్రీనివాసులు,డిఈవో గంగాభవాని కమిటీ సభ్యులకు వివరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్‌ఓ లవన్న, ఏఎస్పి శ్రీనివాసులు, డిటిసి చందర్, డిపిఓ సుస్మిత, అడిషనల్ కమిషనర్ శర్మద,డిప్యూటీ డీఈవో లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలు ప్రారంభించక ముందే రైతు భరోసా కేంద్రాల వారీగా ధాన్యం ఉత్పత్తి వివరాలను పౌరసరఫరాల శాఖకు అందజేయాలన్నారు. మార్కెటింగ్ అధికారులు తేమ కొలిచే మీటర్లు , తూకాలు టార్పాలిన్లు, తదితర ఇతర పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకానికి క్వింటాలు రూ. 2203లు, కామన్ వెరైటుకి రూ. 2183 లు ప్రకటించి నందున , అంతకు తక్కువ కాకుండా రైతుకు కనీస మద్దతు ధర లభించడానికి రైస్ మిల్లర్లు అసోసియేషన్ లతో ఫుడ్ కార్పొరేషన్ అధికారులతో ,వ్యవసాయ, మార్కెటింగ్ ప్రొక్యూర్మెంట్ కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్కు సూచించారు .జిల్లాలో 2,60,03 ఎకరాలలో వరి సాగు జరుగుతుందన్నారు. ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామని వ్యవసాయ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి కలెక్టర్కు వివరించారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డి ఎం సివిల్ సప్లైస్ లక్ష్మీ నరసింహారావు, డీఎస్ఓ వెంకటరమణ, డిటిసి చందర్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధికారి రామకృష్ణ, ఏడి మార్కెటింగ్, సివిల్ సప్లై ఎయస్ఓలు, డీటీలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం...సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు

విశాలాంధ్ర-జలదంకి : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు అన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగుతుందని ఇందుకు నిదర్శనం ప్రతి నిరుపేదకూ స్పెషలిస్ట్ డాక్టర్ల తో వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేశారన్నారు. మంగళవారం కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష 2 సర్పంచ్ రావిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇటీవల పంచాయతీ పరిధిలో జరిగిన రీ సర్వేలో మంజూరైన పట్టాదారు పాసు పుస్తకాలను సర్పంచ్ రావి ప్రసాద్ చేతుల మీదగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాధాకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

చెత్త పై పన్ను సృష్టించిన చెత్త ప్రభుత్వం -ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు పట్టణంలోని 4వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాల పంపిణీ. కోవూరు రోడ్డు తూర్పు వైపు, 4వ లైన్ నుంచి 7వ లైన్ వరకు ప్రాంతాల్లో రోడ్లు, సైడ్ కాలువలు ఏర్పాటు చేయలేదని, పరిసరాలన్నీ కంపు కొడుతున్నాయని స్థానికులు నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, కందుకూరు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడమే లక్ష్యం అని, ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి కోతలు కోశారని విమర్శించారు. మరి వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్కచోటైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా చెత్తతో పేరుకుపోయిన సైడ్ కాలువలు, మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలకు నాగేశ్వరరావును తీసుకెళ్లి స్థానికులు చూపించారు. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తూ, కనీసం చెత్తను కూడా తొలగించలేని చెత్త ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సృష్టించారని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం పాతిక కోట్లు ఇచ్చేస్తున్నా అని జగన్ ఊదరగొట్టారని, ఆ సొమ్ములు ఎందుకు తీసుకు రాలేకపోయారో స్థానిక శాసనసభ్యుడు సమాధానం చెప్పాలన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో, 4 వ వార్డుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రోడ్లు, సైడు కాలువలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడం, యువతకు ఉద్యోగాలు ఇవ్వటం పక్కనబెట్టి మత్తు పదార్థాలకు బానిసలను చేయడం, సంపూర్ణ మద్యపాన నిషేధం పేరుతో మడమ తిప్పటం, విపరీతమైన అప్పులు, అభివృద్ధి లేకపోవడమేనని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించగల సత్తా ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కరేనని, ఈసారి అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని నాగేశ్వరరావు కోరారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు మచ్చా మనోహర్, వార్డు నాయకులు పువ్వాడి రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగల యుద్ధభేరీ మహాసభను విజయవంతం చెయాలి-ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర-రాపూరు: నెల్లూరు పట్ట ణంలోని నర్తకి సెంటర్లో ఫిబ్రవరి 10 వ తేది జరిగె మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతి నిధి గోవింద రంగయ్య పిలుపు ని చ్చారు . ఈ సందర్భంగా గోవింద రంగయ్య మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన నెల్లూరు పట్టణంలోని నర్తకి సెంటర్లో సాయంత్రం మూడు గంటలకి జరిగే యుద్ధభేరి మహసభ కు హాజరు కావాలని రాపూరు మం డలం లోని రావిగుంటపల్లి గ్రామం లో మంగళవారం ఎమ్మార్పీఎస్ కా ర్యకర్తలతో ఎమ్మార్పీ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య మాదిగ మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలమైన సామాజిక వర్గం మాదిగలు ఉన్నామన్నారు. ఒక ఎమ్మెల్సీ ఒక ఎమ్మెల్యే టికెట్ మాదిగలు కేటాయించాలని పాల కులను డిమాండ్ చేశారు ఈ సభ ద్వారా మాదిగల అస్తిత్వాన్ని మాది గల కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మాదిగ బిడ్డ మీద ఉంద ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు కర్రిపం వెంకటసుబ్బయ్య అజయ్ శాసన శ్రీనివాసులు సర్వేపల్లి వెంక టేశ్వర్లు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉదయగిరి : కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం మంగళవారం జరిగింది సీతారాంపురం మండల పరిధిలోని గుంటుపల్లి మారం రెడ్డి పల్లి గంగవరం అయ్యవారిపల్లి గ్రామాలకు చెందిన వందమందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరపున ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామన్నారు కొందరికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ను పలువురు అభినందించారు ఆయన నియోజకవర్గ లో ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటేశ్వర్లు దుర్గయ్య రాగి సుబ్బయ్య ట్రస్ట్ సభ్యులు ముత్తుకూరు సుమన్ బాబు తిరుపతయ్య బుజ్జి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దండి

(మొదటి పేజీ తరువాయి)

త్వానికి బీఎల్‌వోలను, పార్టీలకు బీఎల్‌ఏలను ఎలక్షన్ కమిషన్ పెట్టడం జరిగిందన్నారు. మా బీఎల్‌ఏలతో కలిసి పక్కా హోంవర్క్ చేశామన్నారు. అప్పుడేమో అంతా అయిపోయింది కరెక్ట్ లిస్ట్ వచ్చేసిందని చెప్పారు. అయితే మళ్లీ తామంతా రీ వెరిఫికేషన్ చేస్తే... దాంట్లో సుమారు 2600 వరకు డబుల్ ఎంట్రీ ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వాటన్నింటిని వెంటనే డిలీట్ చేయాలని కమిషనర్‌ను కోరడం జరిగిందన్నారు.కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ...దాదాపు ఒకటిన్నర సంవత్సరం నుంచి ఓటరు లిస్ట్ పైన కసరత్తు చేస్తున్నామన్నారు. అయినా కూడా 2200 డబులింగ్ ఎందుకు ఉన్నాయో తమకు అర్థం కావడం లేదన్నారు. కేవలం కొంత మంది బీఎల్‌వోలు అధికార పార్టీ నేతలకు కుమ్మక్కై...ఇలాంటి పొరపాట్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇందంతా కూడా వైసీపీ ప్రభుత్వం ఆడిస్తోన్న నాటకమని... దీనిని తెలుగుదేశం పార్టీ ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించదని హెచ్చరించారు. నారాయణ చెప్పినట్లు 15 లోపల సరి చేయకపోతే...ఖచ్చితంగా ఆయన సుప్రీం కోర్టుకైనా వెళతారని...అలాగే ఇలాంటి తప్పుడు లిస్ట్‌ని తయారు చేసిన అధికారుల్ని కూడా కోర్టు మెట్లు ఎక్కిస్తామని మరో సారి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కరిముల్లా, టీడీపీ నేతలు ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గోపనపాలెం లో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని గోపన్న పాలెం పంచాయతీ పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ గుండు వెంకారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో వైసిపికి ఓటు వేసి మరలా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే జగనన్నతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మలకొండ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్మా మదన్మోహన్ రెడ్డి, జడ్పిటిసి శివలీలమ్మ, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్ రావు,సర్పంచ్ లు రావి ప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్, బోడి మల్ల కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు గుండు కృష్ణారెడ్డి, గుర్రం జగ్గయ్య నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ దామెర్ల దేవ దాసు, నాయకులు గుమ్మిడి రమేష్, పసుపులేటి ప్రసాద్, కాకాని మహదేవయ్య, గుమ్మలంపాటి కళ్యాణ్, ఉపసర్పంచ్ గుమ్మలం పాటి సుబ్బారావు, కోర్సపాటి రామిరెడ్డి దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ అన్ని శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం



విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :2024 వ సంవత్సరానికి సంబంధించిన నెల్లూరు సిటీ-117 నియోజకవర్గం ఓటర్ల జాబితా లోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నగరపాలకసంస్థ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని అంశాలను చర్చించగా అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో టీడీపీ ప్రతినిధులు పి. నారాయణ, అబ్దుల్ అజీజ్, భువనేశ్వరి ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు దేవీ కుమారి, అర్బన్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మాధవి ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, CHENGALVALA SREENIVASLU (Old Name) , Resident of 25-2-1945, B.V.Nagar, Andhrakesari Nagar, Nellore, SPSR Nellore dt, AP. Here by declare that I have changed my name as **CHENGALVALA SREENIVASULU** (New Name) S/o.CHENGALVALA GURRAJU.

స్థానికులకు 75% ఉద్యోగాలు కల్పించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని కృష్ణ పట్నం పోర్టు వద్ద ఉన్న 'పెట్రెగజ్' (ఎన్.జి.సి) భారత పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ కంపెనీలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కృష్ణపట్నం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ నాయకులు రాగాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ వజ్రమ్మ, రాగాల కోదండయ్య ఆధ్వర్యంలో వందలాది మంది యువత పంచాయతీ పాలక సభ్యులతో కలిసి కంపెనీ గేట్లు మూసివేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాగాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని జీఓ ఇచ్చిన సదరు కంపెనీలు అమలు చేయడం లేదన్నారు. పలు మార్లు యాజమాన్యాలను కలిసి విన్నవించినా స్పందించలేదని చెప్పారు. భూములు యివ్వడం తోపాటు, కాలుష్యం కోరల్లో చిక్కుకుని యిబ్బందులు పడుతున్న కృష్ణపట్నం ప్రజలు, నిరుద్యోగ యువత కు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కోసం ప్రజా పక్షాన నిలిచి పోరాటం చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సోషల్ మీడియా సర్వేపల్లి ప్రెసిడెంట్ ఉదయ భాస్కర్, మాజీ సర్పంచ్ మొలకమ్మ, వార్డు సభ్యులు బి.పోలయ్యలు మాట్లాడారు. ఉదయం 7 గంటలకే ఆయా కంపెనీల గేట్లు మూసివేసి, ఉద్యోగులను లోనికి పోనీయ కుండా నాయకులు రాగాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యువత నిరసన తెలిపారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు టి రాజా, రాం నగర్ పెదకాపులు, నాయకులు, వార్డు సభ్యులు, యువత పాల్గొన్నారు.

కావ్య క్రిష్ణారెడ్డిపై ఉప్పొంగుతున్న అభిమానం

జనజాతరను తలపిస్తున్న కావ్య కార్యాలయం

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గా నియమితులైన కావ్య క్రిష్ణారెడ్డిపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున అభిమానం చూపుతున్నారు. ఆయన కార్యాలయం వద్ద ప్రతి రోజూ జనజాతర తలపిస్తుంది. క్రిష్ణారెడ్డికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. క్రిష్ణారెడ్డిని శాలువాలు, గజమాల లతో సత్కరిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన ఆయనకు ప్రజల కష్టాలు తెలుసని, నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తాడని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కావలి పట్టణ కమిటీ, 40 వార్డుల ముఖ్య నాయకులు, పలు మండలాల నాయకులు విచ్చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కార్యదర్శి జ్యోతి బాబురావు, రూరల్ మండల అధ్యక్షులు అవుల రామకృష్ణ, కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులోపడి బాలుడి మృతి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండలం కనుపూరుపల్లి చెరువులో ప్రమాదవశాత్తు ఓ బాలుడి పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన 13 సంవత్సరాల ఒడిగే వెంకట కళ్యాణ్ మురగళ్ల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. తన సోదరి కాన్పు అయి ఆసుపత్రిలో ఉండడంతో తల్లి ఆమె వద్ద ఉంది. ఈ నేపథ్యంలో మేకలు కాసేందుకు వెంకట కళ్యాణ్ కనుపూరుపల్లి చెరువు వద్దకు వెళ్లేవాడు. సోమవారం యధావిధిగా మేకలను తోలుకెళ్లిన వెంకట కళ్యాణ్ ఎంతకి తిరిగి రాలేదు. మంగళవారం కనుపూరుపల్లి చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువు గట్టు వద్ద చెప్పులు కన్పించాయి. దీంతో ప్రమాదవశాత్తు చెరువులో పడి ఉంటాని భావించి ఆత్మకూరు పోలిసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఆత్మకూరు అగ్నిమాపక అధికారి రమేష్ బాబు ఆధ్వర్యంలో గల్లంతైన బాలుడి కోసం చెరువులో ప్రయత్నించి మృతి చెందిన బాలుడి శరీరాన్ని బయటకు తీశారు. బాలుడి మృతితో కనుపూరు పల్లిలో విషాధఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దాతృత్వం చాటుకున్న డాక్టర్ ప్రణీత్ : రూ.10వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ప్రజావైద్యశాల వైద్యులు డాక్టర్ ప్రణీత్ మళ్లీ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని ఇండియన్ గ్యాస్ కార్యాలయం వద్ద నివసిస్తున్న కొత్తపల్లి సుబ్బయ్య, నీరజల కుమార్తె కీర్తికి చర్మవ్యాధి ఉంది. కరోనా సమయంలో సుబ్బయ్య మృతి చెందాడు. చర్మ వ్యాధి ఉన్న కీర్తికి వ్యాధి ముదిరి ఇన్ ఫెక్షన్ కు గురైంది. దీంతో కీర్తి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. తమిళనాడులోని రయవేలూరులో చికిత్స పొందుతూ ఉండడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకున్న డాక్టర్ ప్రణీత్ కీర్తికి ఆరోగ్య పరీక్షల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సహాయం అందచేశారు.

రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి : ఆర్డీఓ

విశాలాంధ్ర-ఆత్మకూరు : అధికారులు సూచించిన మేరకు రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని, అప్పుడే క్షేమంగా ఇంటికి చేరుతారని ఆత్మకూరు ఆర్డీఓ కురబ మధులత పేర్కొన్నారు. 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో ఎంవీఐ రాములతో కలసి గుడ్ సమారిటన్ పోస్టర్లను ఆర్డీఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత గురించి పలు సూచనలు అందచేశారు. ఎంవీ రాములు మాట్లాడుతూ మంచి సహాయకుడుగా రహదారి ప్రమాద బాధితులకు సహాయం అందించే వారిని గుడ్ సమరిటన్ గా గుర్తించి సత్కరిస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు బాధితులకు సరైన వైద్య చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చునని, రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నిస్వార్థంగా, స్వచ్ఛంధంగా సహాయం అందించి దగ్గర్లోని ఆసుపత్రికి చేర్చాలని, గుడ్ సమారిటన్ గా ఉండాలని కోరుతున్నామని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ శేషారత్నం, ఆర్ఎంఓ ఉషారాణి చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. అదే విధంగా అభిరాం ఆసుపత్రిలో ఎండీ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా గుడ్ సమారిటన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రాపూరు కలువాయి,సైదాపురం మండలాల క్లస్టర్ యూనిట్, బూత్

విశాలాంధ్ర- రాపూరు : ఇంచార్జీలకు ఇంటి గ్రేట్ శిక్షణా తరగతులు రాపూరులోని తెలుగుదేశం నిర్మాణకార్యాలయ ప్రాంగణంలో మంగళవారం రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటే శ్వర రెడ్డి అద్వర్యంలో జరిగిన తెలుగు దేశం క్లస్టర్ యూనిట్, బూ త్ ఇంచార్జీలకు నిర్వహించిన ఇంటి గ్రెటెడ్ శిక్షణా తరగతుల కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ కురుగొండ్ల రామకృష్ణ ప్రత్యక్ష పర్వేక్షణలో శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాపూరు, కలువాయి, సైదాపురం మండలములోని క్లస్టర్స్, యూనిట్, బూత్ ఇంఛా ర్జిలకు నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతుల కార్యక్ర మంలో బాబు షూరుటి - భవిష్య త్తు గ్యారంటీ, ఓటర్ వెరిఫీకేషన్, సెల్ఫ్ రిజిస్ట్రేషన్ పోల్, మేనేజ్‌మెం ట్, కుటుంబ సాధికార సమితి సభ్యులు, టిడిపి యాప్‌ల తదితర విషయాలపై ఇంటిగ్రేటెడ్ సభ్యులు శిక్షణ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాపూరు, కలువాయి మండల అధ్యక్షులు, సైదాపురం మండల నాయకులు, క్లస్టర్ ఇంఛా ర్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు, రాష్ట్ర, నియోజకవర్గ, మండలాల ముఖ్య నాయకులు ,ఐటిడిపి,పి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్కంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వారికి వైద్యం అందించారు. దీంతోపాటు ఉచితంగా మందులు ఆపరేషన్ అవసరమైన వారికి పలు సూచనలు సలహాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో అమలు చేయడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలను దృష్టిలో తీసుకొని ఇంటి వద్దకే వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. జగనన్న హెల్త్ క్లినిక్ పేరిట గ్రామాల్లో క్లినిక్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. హెల్త్ క్లినిక్లతో పాటు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ ప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక పశు వైద్య శాలలో పనిచేస్తున్న సహాయ సంచాలుకులు డాక్టర్ టి. కోటేశ్వరరావు బదిలీ పై డి ఆర్ డీ ఏ గుంటూరుకు వెళ్లారు. ఈ సందర్బంగా సన్మానం కార్యక్రమానికి ఉప సంచాలకులు డాక్టర్ సి హెచ్ వి. ఎస్.చంద్రశేఖరరావు ముఖ్య అతిధిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుంచివిధి నిర్వహణలో విధులు పట్ల అంకిత భావంతో పనిచేసారని కొనియాడారు. కందుకూరు పశు వైద్యాశాలకు ఇంచార్జి గా వచ్చిన వి. వి. పాలెం సహాయ సంచాలకులు డాక్టర్ కె వి.బ్రహ్మయ్య మాట్లాడుతూ పశు సహాయకులు తమ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవరించి నిర్దేశిత లక్ష్యాలను తగు సమయాలలో పూర్తి చేయాలనీ తెలియజేసారు. సన్మాన గ్రహీత కోటేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుంచి పశు సహాయకులు, పశు వైద్యాధికారులు తనకు సహకరించారని అందువలనే మండలానికి ప్రధమ స్థానంలో ఉంచానని తెలిపారు. బదిలీ పై వేరే మండలాలకు వెళ్లిన పశు సహాయకులను అమర్నాథ్, ఖాదర్ వలి, క్రాంతి కుమార్ ఈ సందర్భంగా సన్మానిచారు. ఈ కార్యక్రమంలో మాచవరం, కోవూరు పశు వైద్యులు డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ సుధాకర్, పశు వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు పి. విజయ, జి. విజయ సాగర్ పశు వైద్య సహాయకులు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని వెదజల్లుతున్న బూడిద లారీలు.!

విశాలాంధ్ర-ముత్తుకూరు : సాగరమాల రోడ్ల నిర్మాణానికి ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు బూడిదను తమ గ్రామాల మీదుగా తరలించడంతో గ్రామాలన్నీ బూడిద కాలుష్యంతో నిండి పోతున్నాయని అందువల్ల తక్షణం బూడిద లారీలు గ్రామాల్లో వెళ్లకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుంపల నాగరాజు పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి అంకయ్యలు అధికారులను కోరారు. మంగళవారం పంటపాలెంలో విలేకరులతో మాట్లాడుతూ సాగర్ మాల రోడ్డు వేసేందుకు టెండర్లు పడుకున్న కాంట్రాక్టర్ మట్టికి బదులుగా ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్తు ప్రాజెక్ట్ బూడిదను ముసునూరువారి పాలెం, పెడతా పోలూరు, బ్రహ్మదేవం, తాళ్లపూడి, మల్లూరు, ముత్తుకూరు, నారికేల్లపల్లి, పంటపాలెం పంచాయతీల మీదుగా టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. టిప్పర్లలో బూడిద తీసుకుని వెళ్లే రోడ్డుపై టిప్పర్ల నుండి ఎగిసిపడి బూడిద రోడ్డుమీద, ఇళ్ల పైన, తినే ఆహారంలోనూ, తాగే నీటిలోనూ పడుతోందని అందువల్ల అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. కావున బూడిద లారీలను తక్షణం నిలిపివేయాలని తాము ఇప్పటికే కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డిని కలిసి విన్నవించినట్లు తెలిపారు. తక్షణం ఈ టిప్పర్లను మరో మార్గం ద్వారా తరలించాలని అధికారులను కోరారు.

నరసాపురంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-గుడ్లూరు: మండలంలోని నరసాపురం సచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ కార్యక్రమం జరిగింది. మొత్తం 472 మంది పేషంట్స్‌లను వైద్య అధికారిని సాయి ప్రియాంక చూసి మందులు ఇచ్చినట్లుగా తెలిపారు. చైతన్య, వెంకట్ అరవింద్ స్పెషలిస్ట్ డాక్టర్స్, వెంకట సుబ్బయ్య కంటి విభాగంలో పేషంట్స్‌ను పరిశీలించారు. అవసరమైన మందులు ఇచ్చినట్లుగా తెలిపారు. ఆరోగ్య సలహాలు పాటించాలని సూచించారు. సుబ్బారావు పాల్గొని మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రియాంక, మారుతీరావు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఫర్నిచర్ వితరణ

విశాలాంధ్ర-ముత్తుకూరు : పంటపాలెం పంచాయతీ పరిధిలోని మూడు అంగన్వాడీ కేంద్రాలకు పామాయిల్ ఫ్యాక్టరీ ఫర్నిచర్ ను మంగళవారం పంపిణీ చేశారు. పంటపాలెం పంచాయతీలోని కోళ్లమిట్ట, పంటపాలెం, పంటపాలెం దళితవాడలోని అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు కుర్చీలు, బ్లాక్ బోర్డులు, వేయింగ్ మిషన్స్, డోర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఎఫ్ పామాయిల్ ఫ్యాక్టరీ డీజీఎం ఫాల్గుణ రావు మాట్లాడుతూ తమ ఫ్యాక్టరీ పంటపాలెం పంచాయతీలో కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశారన్నారు. అందులో భాగంగానే పంటపాలెం పంచాయతీ పరిధిలోని మూడు అంగన్వాడీ కేంద్రాలకు పంచాయతీ సర్పంచ్ అలపాక సీనయ్య, ఉప సర్పంచ్ తి న్నెలపూడి బ్రహ్మానందం, ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ రెడ్డి లు సూచన మేరకే తాము వీటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం సర్పంచ్ ఆలపాక సీనయ్య మాట్లాడుతూ ట్రిపుల్ ఎఫ్ పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటడమే కాకుండా, రెండు చర్చిలకు ప్రహరీ గోడలు కూడా నిర్మించిందన్నారు. ఫ్యాక్టరీ సిబ్బంది శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సిడిపిఓ రాజ్యలక్ష్మి, సూపర్వైజర్ సుబ్బమ్మ, అంగన్వాడి వర్కర్లు మంజుల, పోలమ్మ, సుజన తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు ఇచ్చి ఉంటే పేదలకు బాడుగలు, అప్పుల భారం తీరేది

నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు 51వ డివిజన్ కపాడిపాలెంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీచేసి నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రజల వద్దకు వెళుతుంటేవారు తమకష్టాలను తెలియపరుస్తున్నారని ప్రతి ఇంట్లో ఏదో ఒక సమస్య నెలకొని ఉందనిటిడిపి అధికారం చేపట్టగానే ప్రజల సమస్యలన్నీ తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరూ తమకు సొంత ఇల్లు లేదని ఆవేదన వ్యక్తపరుస్తున్నారని బాడుగలు కట్టుకోలేకపోతున్నాం అంటున్నారన్నారు. టిడ్కో ఇళ్ళ కోసం అప్పులు తెచ్చి కట్టామని చెపుతున్నారని, పేద ప్రజల కోసంకట్టిన ఇళ్లు వారికి ఇచ్చేసి ఉంటే వారిపైఅప్పుల,బాడుగలభారంఉండేదికాదనిఅన్నారు.టిడిపి ప్రభుత్వం రాగానే పేదప్రజలకు ఇల్లు కేటాయిస్తామని తెలిపారు. వారి బాధలు సమస్యలు తీర్చడానికి శతవిధాల ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్ కుమార్, బాలా, కుమార్ మంగళం, జానా వాసు, ఎంబెటి సందేశ్, వాదనాల నరేష్, బండి ప్రవీణ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు- మేయర్ స్రవంతి జయవర్ధన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరం31వ డివిజన్లో 46లక్షలతో రామకోటయ్య నగర్‌లో రోడ్డు నిర్మాణ పనులను మేయర్ స్రవంతిజయవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగ మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డినిమన31వడివిజన్ ఇంచార్జిలు అయిన ఆదిరెడ్డిసుబ్బారెడ్డి టీవీఎస్ కమల్, నవీన్ డివిజన్ పెద్దలు అడిగిన వెంటనే ప్రభాకర్ రెడ్డి 46 లక్షల రూపాయలతో ఈ రోడ్ ని శాంక్షన్ చేయడం జరిగింది, రెండు వారాలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాము అన్నారు, పర్యటనలో స్థానిక ప్రజలు 100మీ. సిమెంట్ రోడ్డు కావాలని అడిగారు అడిగిన వెంటనే 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు శాంక్షన్ చేయించాము, గడిచిన సంవత్సర కాలం లో ఒక్క 31 వ డివిజన్ లో 7 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు జరిగాయి. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి పనులు, ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పన విషయంలో ఎంత చిత్త శుద్ధి తో ఉందో చెప్పడానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో గడిచిన సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధే నిదర్శనం అన్నారు.ఆదాలని ప్రజలందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని రాబోయే ఎన్నికలలో మంచి మెజారిటీ ఇచ్చి మరింత అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్న అన్నారు. ఈ కార్యక్రమంలోడివిజన్ నాయకులు బోయిళ్ళఆదిరెడ్డి ,సుబ్బారెడ్డి టీవీఎస్ కమల్,నవీన్ నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారతీయవిద్యా వికాస్ స్కూల్‌లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వనంతోపు సెంటర్,జనహిత వాత్సల్యచిన్నారుల వృద్ధుల ఆశ్రమం, భారతీయ విద్యా వికాస్ స్కూల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో భాగంగా కబడ్డీ డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జిల్లాకోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ గేమ్స్ యోగ వ్యాయామం అన్నీ కూడా విద్యార్థులు శారీరకంగా,మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు ఆరోగ్యాన్ని పెంపొందింపజేసేందుకు తోడ్పడతాయని తద్వారా విద్యార్థులు చదువుల్లో, అన్నిరంగాల్లో కూడా మంచిగా రాణించవచ్చన్నారు.అనంతరం జనహితవాత్సల్యఆశ్రమంఆర్గనైజింగ్ సెక్రటరీ జివిసాంబశివరావుమాట్లాడుతూఅనాథ విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆరోగ్యశ్రీ కార్డులు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దయచేసి విద్యార్థులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంచిగా సేవలు అందే విధంగా వ్యవహరిస్తున్న ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ డి. చంద్రశేఖర్‌ను ఏపీజిఎఫ్ జిల్లా చైర్మన్ చేజెర్ల సుధాకర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, ఉద్యోగ సంఘ నాయకులు సేవా టీం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అరవ పరిమళ, రాఘవ. విశ్వనాథం రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్, కల్పం శ్రీనివాసులు రిటైర్డ్ ఆరోగ్యశాఖ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ, యమ్. విజయమ్మ రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ నర్స్, బాల రాజు ఏపీ జిఇఫ్ జిల్లా ట్రెజరర్, మల్లికార్జున జిల్లా వైస్ ప్రెసిడెంట్, ఖాదర్ మస్తాన్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, వాత్సల్య మల్లికార్జున,గిరి పాల్గొన్నారు.

వెంకటగిరి టిడిపి ఎమ్మెల్యే టికెట్ బిసిలకివ్వాలి

విశాలాంధ్ర -రాపూరు : వేంకటగిరి నియోజక వర్గ ఎంఎల్ఏ టికెట్టు బిసిలకు ఇవ్వాలని రాపూరు పట్టణం లోని వినాయక స్వామి గుడి వద్ద మాజీ మండల టీడీపీ అధ్యక్షులు గంగోడి ఆనంద్, టీడీపీ నాయకులు తుమ్మలపల్లి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటగిరి నియోజవర్గంలో బీసీ జనాభా అధిక సంఖ్యలో ఉండడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయిస్తే పార్టీ సునాయా సంగా గెలుస్తుందన్నారు. అగ్రనేతలు ఇకనైనా బీసీలకు ఇస్తే పార్టీ విజయం నల్లేరు మీద నడకగా మారుతోందన్నారు.ఈ కార్యక్ర మంలో ఖాదర్ బాషా, బత్తిన చంద్రా రెడ్డి, ముళ్లపాటి చిన్న సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం,నాగయ్య,బాద్షాకోటి,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో దుంపవారి పల్లి ఎస్టీ కాలనీ

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని దుంపవారి పల్లి గ్రామంలోని ఎస్టి కాలనీ గత 15 రోజులుగా అంధకారంలో ఉందని పంచాయతీ డి డి ఓ శేఖర్ కరిముల్లా మంగళవారం తెలిపారు. మెయిన్ లైన్ తెగి పడటంతో అక్కడ రైతులు భయాందోళనకు గురై ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆపివేశారు. ఈ సంఘటన జరిగి 20 రోజులు అవుతున్న ట్రాన్స్కో అధికారులు పట్టించుకోలేదని అన్నారు సంబంధిత జూనియర్ లైన్మెన్ కు ఎన్నిసార్లు ఫోన్లు చేసిన ఆయన నుంచి స్పందన కరువైందన్నారు. దాంతో పంచాయతీ రైతులు స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంటు లైన్ ను మరమ్మత్తు చేసి పునరుద్ధించాలని కోరారు.

కావ్యాను అభినందించిన బోగోలు టీడీపీ నేతలు

విశాలాంధ్ర -బిట్రగుంట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డిని ప్రకటించడంతో ఆపార్టీ బోగోలు మండలనేతలు మంగళవారం కృష్ణారెడ్డిని తన నివాసంలో కలిసి అభినందించారు. కావలిటిక్కెట్ పైఇన్నాళ్ళ ఉత్కంఠకు తెరదిం చుతూ ఆపార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలుగుదేశం పార్టీ గెలుపునకు సమిష్టిగా కృషిచేసి కావలి గడ్డపై టీడీపీ జెండా ఎగుర వేస్తామని బోగోలుమండలకన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు అన్నాడు. ఈ కార్యక్రమంలో కోడూరు వెంకటేశ్వర్లురెడ్డి ఆవుల సురేష్ లాయర్ శివప్రసాద్ రెడ్డి గద్దె కొండయ్య తదితరులు ఉన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి సేవలో కురుగొండ్ల రామకృష్ణ

విశాలాంధ్ర- రాపూరు : వెంకటగిరి నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా కురుగొండ్ల రామకృష్ణను అధిష్టానం నిర్ణయించడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు కురుగొండ్ల రామకృష్ణ అనుచరులు, సన్నిహితులు మంగళవారం రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో వెలసి యున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వెంకటగిరి నియోజకవర్గంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నా యుడు ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఎన్నిక చెసినసందర్భంలో రాపూర్ మండలంలోని పెంచలకోన పెనుసుల లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న కురుగొండ్ల రామకృష్ణను అలయ ప్రదాన ఆర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి వెద మంత్రాలతో పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేసారు. వీరితో పాటు రాపూరు టిడిపి మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అదికార ప్రతినిధి నువ్వుల శివరామ కృష్ణా,రాష్ట్ర ఎస్ఎస్ఎల్ ఆర్గనైజర్ సెక్రెటరీ పచ్చిగర్ల రత్నయ్య, రామచంద్ర నాయుడు, కెవికే ప్రసాద్,పట్టణ అధ్యక్షులు కోటినాయుడు, మండల మహిళా అధ్యక్షు రాలురమణమ్మ, మండల పార్టీ అ ధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు బూతు కన్వీనర్లు,తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజకవర్గం రా పూరు సైదాపురం, కలువాయి మం డలాల నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన .. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : "వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా ముందుగా వికసిత భారత్ సంకల్ప యాత్రా ప్రతిజ్ఞ ను చదివి, అందరి చేత ప్రతిజ్ఞ చెయించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హత వున్న ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేయాలని, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు నగరపాలక సచివాలయం సిబ్బందికి సూచించారు.మంగళవారం ఉదయం స్థానిక మైపాడు రోడ్డు 3వ మైలు సెంటర్ సమీపంలో, మధ్యాహ్నం వీవర్స్ కాలనీ శెట్టి గుంట రోడ్డు వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను నిర్వహించారు. క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, మెడికల్ క్యాంపు లు,అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎమ్ స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు , తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.జె.పి. నాయకులు సురేంద్ర రెడ్డి, రాజేశ్వరమ్మ, ఆదినారాయణ,జయచంద్ర,శ్రీనివాసులు నగర పాలక సంస్థ అదనపు డైరెక్టర్ హార్టీ కల్చర్ ప్రదీప్ కుమార్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, నగర పాలక సంస్థ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర -బిట్రగుంట : బోగోలు మండలంలోని కోవూరు పల్లి వద్ద జాతీయ రహదారిపై కావలి నుండి నెల్లూరు వెళుతున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు వెనుక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బిట్రగుంట ఎస్సై శేఖర్ బాబు కథనం మేరకు నెల్లూరు నీలగిరి సంఘానికి చెందిన ఎండ్లూరు చంద్రశేఖర్(47) పుస్తకాల ఏజెన్సీలో రెప్రజెంటివ్‌గా పని చేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో కావలి నుండి నెల్లూరుకు వెళుతూ జాతీయ రహదారిపై కోవూరు పల్లి సర్వీసు రోడ్డు ప్రాంతానికి వచ్చారు. కావలి నుండి అల్లూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు వెనక నుండి ఢీ కొట్టింది. దీంతో వెనక టైర్ల కింద పడ్డ చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బిట్రగుంట పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు సిటీ, ఆత్మకూరు రూరల్ . కావలి రూరల్, దుత్తలూరు, వింజమూరు, సీతారామపురం, కొండాపురం, కలిగిరి, దగదర్తి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఇందుకూరుపేట, పొదలకూరు, కలువాయి, సైదాపురం, వెంకటాచలం, అనంతసాగరం, సంగం, ఎ.ఎస్.పేట, చేజర్ల,

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332